గోలకొండ పత్రిక

103544

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2135

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర పుష్య శు॥ ౪ బుధవారము (౨౮ డిసంబరు ౧౯౨౭) } సంచిక ౬౪

ఉర్దూభాషాప్రశంస

(కే. రామయ్యగారు)


భాషోత్పత్తి యెప్పుడు ప్రారంభమైనదో, దాని నెవరును తెలియజాలరు. అదేమి చిత్రమోకాని, తనంత భాషలన్నిటికంటెను వెనుక సృష్టింపబడినదైనను, ఉర్దూభాష ప్రస్తుతము కొన్ని దేశ భాషలకన్న మిన్నయై యున్నది. ఈ భాషకు మొగలాయి చక్రవర్తులును, షాహజహాను కాలమున అస్తిత్వము కల్గినది. అరబ్బు, [illegible], సంస్కృతము మొదలు స్వతంత్ర భాషా కోశములు, అది పదములతో కలసి [illegible] ఉర్దూ భాష్యము [illegible] గలిగిన భాషయనే. ఇట్లుండినను, [illegible] భాషలకు తలమానికమై యున్నది. దీనికి ప్రజాదరణముతో బాటు, రాజాదరణము కూడ కొంత ప్రబలమైనది.

ప్రపంచములో నేభాషయైనను రాజాదరణము లభించనిది వృద్ధినొందజాలదు. ఒక్క భాషయే కాదు. [illegible], మతి, సాంఘికములు కూడ అట్టే. ముసల్మాను [illegible] ఉదాహరణముగా దీనికొక [illegible] మతమేమి, బౌద్ధమతమేమి, మహమ్మదీయ మతమేమి, క్రైస్తవ మతమేమి, రాజాదరణము వలనే కదా విజృంభించినవి.

ఇటులనే ప్రస్తుతము మిక్కిలి యభివృద్ధిగాంచి, గాంచుచున్న భాషలు, కళలు, రాజాదరణము వలన ఫలితములు సాధారణముగ కవులు దక్షిణులగుటకు తెలుస్తిరము కారణముకనిత్వమునకు, తద్వార భాషకు, రాజపోషణ అని చాల్యమై పోయినది. కవులు రాజాశ్రయము లభించుట వలననే, వారి యందర పోషణ చింత [illegible] కరముగ ఫలితము కలిగినది. జీవనో[illegible] కనుము, ఈ రెండు భిన్న హృదయములు. ఇక నాదరించు మరోజే స్వయముగ కవియైన చెప్పవలయునా! బంగారమునకు పరిమళము వచ్చినట్లుండును. ఉర్దూ భాషకూడ నిట్టి అస్తిత్వమును బొందినది మొదలు, ఉత్తర హిందుస్థానమున మొగలాయి చక్రవర్తుల యొక్కయు, పరిపాలన, ముఖ్యముగా [illegible] రాజులయొక్కయు ఆస్థానమున పెంపొందినది. ఆంగ్లేయ ప్రభుత్వ [illegible] మొదలు భరత ఖండమున దేశ భాషలకు జరిగిన ప్రోత్సాహము లభించుటలేదు. దీనికి ఎన్నో ప్రబల కారణములు కలవు. ఏది యేమి, ఆంగ్లేయులు [illegible] ఖండము [illegible] స్థానము [illegible]. దానినెడి, ప్రోత్సహించ [illegible] భాషలు [illegible], దేశీయరాజుల వలన దేశభాషలకు కొంత ప్రోత్సాహము కలిగినది; కలుగుచున్నది.

భాషాభివృద్ధికి, రాజాదరణమునకు గల పరస్పర సంబంధముల నిట్లు ఎడనిచ్చి, కొంత సారస్యతను గుఱించి విచారింతము.

భాషయొక్క సంపూర్ణత, అసంపూర్ణత, దాని వైశాల్యము బట్టియుండును. వైశాల్యమనగా, శాస్త్రమందుగాని, కళలయందుగాని, కేవలము సారస్వతమందుగాని, మానవుని మనోభావములను సంపూర్ణముగా వెల్లడించుటకు తగినంత శబ్దజాలముండుట. ప్రథమమున నేభాషయందైనను, ఇట్టియనేకారణము [illegible] [illegible], అవసరములబట్టి, విజ్ఞులు క్రొత్త క్రొత్త పదముల సృష్టించుచుండెదరు. అయితే పదసృష్టియందు, ఇతర భాషలయందలి పదములకెక్కువ [illegible], అనువాదము [illegible], మానవునికి కొంత స్వాతంత్ర్యముండి తీరవలయును. ఈ రహస్యమును ఉర్దూభాషజ్ఞులు గ్రహించగలిగిరి. కావుననే, ఈభాష నేటింత వైశాల్యమును బొందినది. అనగా ఒక్క నూరు సంవత్సరములు పూర్వము వాడుకలోనున్న భాషను, ఇప్పటి భాషతో పోల్చి చూచిన, ఎంతయో తారతమ్యమున్నట్లు మనము [illegible] గలము. క్రీ. శ. [illegible] వ సంవత్సరమున ఉర్దూభాషయందు రాజకీయ వ్యవహారములు జరుగుట



మొదలైనది. ఒక్కొక్క కవి కృతము తమవారికే అంకితముగా చేసిరి. ౧౮౦౦ సంవత్సరమున ప్రథమ సాహిత్యాభివృద్ధి కలిగినది. ౧౮౫౦వ సంవత్సరమున ఇతర భాషా గ్రంథముల అనువాదము ప్రారంభమైనది. క్రమేణ ఉర్దూభాష దినదినాభివృద్ధి నొందుచు నేటి దశలోనున్న దనుటకు నిరాక్షేపముగా చెప్పవచ్చును. కవులు రచన తమ పురాతన పద్ధతిని త్యజించి ఆధునిక మార్గముల నవలంబించుచున్నారు. ఇంగ్లీషు భాషయందున్న ఎన్నియో శాస్త్రీయ గ్రంథము లనువదింపబడి యున్నవి. ఇంజినీయరింగు, వైద్యము మొదలగు సుశిక్షిత శాస్త్రములుగూడ పరివర్తనము నొందుచున్నవి. ఆట్లే సంగీతాది లలితకళలు, గద్యకావ్యములు మిక్కిలి మనోహరముగ ఇంగ్లీషుభాషా శైలిని వ్రాయబడుచున్నవి. ఇందొక రహస్యముగలదు. అదేమన, ఇంగ్లీషుభాషను, ఇతరభాషలయందు మార్చినలెనన్న, కడను కొన్ని దేశభాషలకన్న ఉర్దూభాషయం దెక్కువ అవకాశము గలదని నాయూహ. వాక్యనిర్మాణము (Construction of Sentence) ఈయుర్దూ భాషలయం దించుమించుగా నొక్కటియే. ఇంగ్లీషు భాషయందొక సంక్లిష్టవాక్యమున (Complex Sentence) ఉపవాక్యము (Clause) ఎచ్చట నుపయోగింపబడుచున్నదో ఉర్దూభాషయందుగూడ నచ్చటనే యుపయోగింపబడుచున్నది. Direct Speach వ్రాయుటయందు గూడ ఉర్దూ భాషజ్ఞులు ఇంగ్లీషువారి ననుకరించుచున్నారు. ఇంతకుమున్నే లేని యనేకోశముల తమభాషయందు గల్పించుకొనుటలో ఉర్దూభాషా కోవిదులు మొనగాండ్రు "That may be true" insisted the former, "But tell her that it is for her own good" దీనిని మనము తెలుగులో ననువదింప వలయునన్న 'Insisted the former" అను దానిని వాక్యమునకు ముందో, వెనుకనో చేర్చవలసి యుండును. కాని, స్వతంత్ర భావములుగల ఉర్దూ భాషజ్ఞులు, ఇంగ్లీషులో నున్నట్లే, అనువదించుచున్నారు. ఉదాహరణమునకు జూలై (౧౯౩౬) 'నైరంగి ఖయాల్' మాస పత్రికలో నొక విలేఖరి యిట్లు అనువదించెనో చూడుడు —

تم کون ہو اس نے گرج کر کہا اور تم کیا کر رہے ہو

ఇది "Who are you" roared he, "and what are you doing"? అను దానికి సరియైన అనువాదము. ఈ శైలి నింకను మన తెలుగునా రనుకరించుటలేరు. ఇక ముందైనను, వారిట్టి వ్రాయుటారంభ మవలంబించుట మేలు. ఎందరో, యెంతమందో, హిందూసిద్ధి వ్రాసినను, చిన్న యమూల్య సోమయాజి వంటివారిచేతను, క్రొత్తవారును మున్నగువారు తెలుగు నైతము సరియగుకుల నాముసుకుల గనికాని, సాహిత్య దండయాత్ర సాగించుచుండెను, నిర్భయముగా మేనమన్నారు. ఇవి వినవచ్చుటకే వారి నిర్ణయము. ఇకనైనను, సరియైనట్టి పదములు వాడవలెనని వ్రాసిరి. మొదలు మొదటిదిగా వాదము. కాని స్వస్వ సద

వ్యాకరణతో వ్రాయు పేర్చుకొనుచుండెను. తనక తనక పేరు తీయుచుండును.

ఆంధ్రభాష, వ్యాకరణ పద్ధతుల యందమనుడు, శైలియందును ఎంతో సంస్కరింపబడినది. "అది యట్లుండె?" విదము, "కృపాసముద్రం బగుచున్న రవిరథ తురంగ, శృంగార చామర చ్ఛటా ప్రేక్షణ, తుణ్ణో, ద్విజ చమర సముదయంబగు సదయాంబు నందగల విశేషంబుల సేవకణి మైన లెక్కింప శక్యంబె?" యను ఊపిరియాడని ప్రబంధశైలికిని, ఇప్పటి శైలికిని హస్తిమశకాంతరము గలిగినది. కాని, ఉర్దూభాష గాంచిన యభివృద్ధి, తెలుగుభాషకు ఇంకను గలుగలేదని నిస్సంకోచముగా వ్రాయుదును.

ఒక్కొక్క వ్యాకరణ పద్ధతులు ఇంగ్లీషుతో సరిసమానముగ నున్నంత మాత్రమున ఉర్దూ భాషకు వన్నె కలుగలేదు. లోకోక్తులను, సామెతలను గూడ ఉర్దూభాష ఇంగ్లీషునుండి అరవు దెచ్చుకొను చుండుటవలన ఉర్దూ సారస్వతమునకు వైశాల్యము చెందుచున్నది. మచ్చునకు చూడుడు:—Necessity is the mother of invention అను సామెతను ఉర్దు

ضرورت ایجاد کی ماں ہے

అని చక్కగ చెదరకుండ తనలో మార్చుకొనినది. దీనినే, తెలుగులో "అవసరము కనిపెట్టడమునకు తల్లి" యని వ్రాసినచో నెంత అపభ్రంశముగనో యుండును. ఈ భాషా శైలిని తెలుగును గూడ మించిపోవుచున్నది.

మన స్పష్టికాంతమరని సారస్వతమునుండి శాస్త్రము వైపు మరల్చితిమేని, ఉర్దూభాష చేయుచున్నంత ముందంజ చాలకొలది భాషలు చేయుచున్నవి. శాస్త్రీయ పదముల ననువదించు నప్పుడు, ఉర్దూభాషజ్ఞులు ఇతరుల పరిహాసమునకు వెరచుట లేదు. సాధ్యమైనంత వరకు అరబీ భాషనుండి సాయము బడయుదురు, వీలులేనప్పుడు నూతన పదముల సృష్టించుటకు సాహసింతు రున్నారు.

ఈ సందర్భమున మన మహాఘనత వహించిన నిజాం ప్రభువుగారు చేయుచున్న మేలు సారస్వత చరిత్ర యందు సువర్ణాక్షరములతో లిఖింపదగిన యున్నది. మొదటినుండియు, ఈరాష్ట్రము ఎందరో కవులకు ఆశ్రయ మిచ్చినది; ఇచ్చుచున్నది. మోహసన్ ముల్కు, వికారుల్ముల్కు, తాజానాజ్జలి మున్నగు వారందరు ఈ రాష్ట్రపు సహాయ సంపత్తికి కృతజ్ఞులుగ బ్రతుకుచు యుండిరి. మౌలానా జఫరలీ ఖాన్, అబ్దుల్ హలీం షరర్, బిల్గిరామి మొదలగు కవికోవిదులందరిప్పటికి, ఈ ప్రభుత్వమునకు కృతజ్ఞులై యున్నారు. ఉస్మానియా సర్వకళాశాల, ఉస్మానియా వైద్య కళాశాల ఈ యుదార స్వభావులగు నిజాం ప్రభువుగారికీకల భాషా సేవకు కనిపించుచుంటలై బాటుచున్నవి. ఈరెండు కళాశాలలందలి విద్యాభిమానము ఉర్దు యందే జరుగుచున్నది. ఈమహా ప్రభువు స్వయముగా కవియయ్యు ఎందరో ఇతర కవులకు కల్పవల్లియై యున్నారు. వేలకొలది రూప్యముల నెలవునకే వరిదర్శన కాఖ నొకదానిని

బహిరంగలేఖ

శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి

అయ్యా,

ఇచ్చట మాకు, రెడ్డి మహాశయులకు నొక సందేహము కలిగినది. ఆ సందేహమును మీరు పెద్దలయిన శాస్త్రీయులతో నివారింపవలసిన మీకు వెలువరింపుచున్నాము. అది రెడ్డికుల మహాశయుల ప్రశ్నయేమనగా ఎల్లప్పు రెడ్డి కులములో మన మా తాపితృలు మరణించిన మాపతిథి దినమున తిథికార్యములు బ్రాహ్మణోత్తములచే నిరవేర్చుకొనుచున్నారు. ఇది అందరికి తెలిసినదే. అట్టితిథి దినములజరుగు కర్మ సమయములో బ్రాహ్మణోత్తములు రెడ్డికుల మహాశయులకు యజ్ఞోపవీతము మంత్రయుక్తముగా వేసితిథికర్మ ముగియగనే తీసివేయుదురు. మాకు యజ్ఞోపవీతము అన్యత్ర లేనియెడల బ్రాహ్మణులు యజ్ఞోపవీతము వేయుచుండుటకు, మంత్రయుక్తముగా వేసిన యజ్ఞోపవీతమును మరల తీసివేయు టెందుకు. అను చాల బాధకరమైన ప్రశ్న రెడ్డి మహాశయులు మాపై ప్రయోగించి బలవంతము చున్నారు. దీని శాస్త్ర ప్రమాణము మాకు జూపింప గలరని బలవంత పెట్టుచున్నారు. వీరి ప్రశ్నకుదగిన సమాధానము శాస్త్రోక్తముగా చెప్పు పెద్దలు ఇచట లేనందున దమ సందర్భమునకు వివరణ సరయుటకై యున్నాము. మీ వ్యతికలో సుపోద్ఘాతములు వ్యాసములు వ్రాయు పెద్దలకు ఈ విషయము తెల్పి ప్రశ్నకు దగిన శాస్త్రాధారము వెతికి మీ గోలకొండ పత్రికలో బ్రకటించుటయే నాకు నాకు ప్రత్యుత్తరము దయచేయుంచ ప్రార్థింతును. ఈ బాధనుండి తప్పు కృతార్థుడనైతే భారములని నమ్మియున్నాను.

ఇట్లు
పులిజాల వేంకటరావు

(యజ్ఞోపవీత ధారణాధికారము ద్విజులకే యున్నది. ద్విజులే కర్మాములు చేయుదురు. రెడ్లను ద్విజులని భావించిన వారెల్లప్పుడును యజ్ఞోపవీతములు ధరించి కర్మల నాచరింప వచ్చును. శూద్రులని భావించిన వారికి కర్మలుకూడ సమయములందు మాత్రము యజ్ఞోపవీతములు వేసికొనుమనుటకు గ్రంథ గతి గిందు వైదికులు వారి ద్రవ్యమున కాసించి యట్లు చేయుచుండవలెను.

యజ్ఞోపవీతము లెప్పటికిని ధరించి స్మృతి సూచిత కర్మ లాచరింప వలెనా! లేక యజ్ఞోపవీతములు శ్రాద్ధములందును సంపరము లేదని యవ్యక్తి యలెనా! యను విషయములు నిర్ణయించుకొనుట రెడ్లపనియే.

శ్రాద్ధములందు మాత్రము రెడ్లకు ఆచారముల యధికారము గలదు. ఒక్కొక్క కాలములందు లేదని చూపించు శాస్త్రమునకును వ్రాయబడలేదు.

సం)

సాగించి యున్నారు. తద్వారా కేవలము గద్య, పద్యములు, లలిత కళలే ఉర్దూయందు మార్చుబడుచుండుట లేదు. పరిభాషికములు (Technicalities) గూడ ఉర్దూలో మార్చబడుచున్నవి; పరిభాషయు నూతన పదసృష్టి మిక్కిలి స్వతంత్రతతో జేయుబడు చున్నవి. ఈ పదసృష్టియే భాషా వైశాల్యమునకు కారణము.

కాంగ్రెసు మహాసభ

రాష్ట్రీయ సంఘముల తీర్మానములు

భారత జాతీయ మహాజన సభయందు చర్చింపుటకు వివిధరాష్ట్ర కాంగ్రెసు సంఘములవారు పలువిధములగు తీర్మానములను పంపిరి.

ఆంధ్రసంఘమువారు స్వయం నిర్ణయాధికారమునకు రాయలు కమీషను నియామక [illegible] కేవలము వ్యతిరేకముగ నున్నదని సూచించుచున్నారు. ఢిల్లీ సంఘమువారు [illegible] సూచించుచున్నారు. బ్రిటిషు పార్లమెంటువారు భారత చట్టసభా తీర్మానమును [illegible] కమీషను నేర్పాటు చేసియున్నారని కర్ణాటక సభవారు నిరసించుచున్నారు. స్వరాజ్య విధానమును నిష్పక్షపాతముగ తీర్మానించవలయునని రాష్ట్ర సంఘములు కోరుచున్నవి. ఈ సంఘమును బహిష్కరించి [illegible] స్వరాజ్య విధాన మేర్పాటు చేయు నధికారముగల సర్వకక్షుల సంపూర్ణ ప్రాతినిధ్యము గల సంఘమొకటి నియామకము [illegible] తీర్మానము [illegible] కర్తవ్యమని ఆంధ్రులు తెలుపుచున్నారు.

స్వరాజ్య విధానము [illegible] విభిన్న సంఘములను [illegible] ఫలకము [illegible] నియమించుచున్నారు. భారతీయులెల్లరు సమాన గౌరవముల కలసి పనిచేయు [illegible] యుండవలయునని ఢిల్లీ సంఘమువారి యభిప్రాయము.

[illegible] (గత [illegible]) నెలలో భారత నాయకులు ఢిల్లీ నగరమున సభగూడి డా॥ అనిబెసెంటుగారి ఇండియా కామన్వెల్తు బిల్లు ననుసరించి స్వరాజ్య విధానమును చర్చించి నిర్ణయించవలెనని కర్ణాటక సభవారు వ్రాయుచున్నారు.

కాంగ్రెసు సభ్యులు స్థానికోద్యోగ [illegible] సహకారము నిరాకరించుట వలన [illegible] విధానము కొనసాగదాయెను. [illegible] కాంగ్రెసు సభ్యులక్షి యెన్నికలయందు కాంగ్రెసు పేరున పోటీ చేయరాదు. కాని [illegible] వత్తాసు [illegible] నివ్వవలెనని ఢిల్లీ సంఘమువారు సూచించుచున్నారు.

భారతదేశ చట్టసభలయందు సభ్యులు [illegible] యుండవలెనని యాంధ్రులను చున్నారు.

స్వదేశ సంస్థాన వాసులు నేతలు భారత కాంగ్రెసు మహాసభయందు [illegible] సమస్త విధానమును [illegible] యుండవలెనని సంగ [illegible] కోరుచున్నారు.

[illegible] బర్మాను విడదీయుట కెట్టి సమయములోను ఈ [illegible] దేశము [illegible] పరస్పర [illegible] భాగ్య కర్తవ్యమనియు, బంగాళా నిర్బంధితుల విడుదల కొరకు కాందోళన సల్పవలయుననియు బర్మావారు వ్రాయుచున్నారు.

ఇటువంటి నింకనుగల సంఘములెల్ల కాంగ్రెసు మహాసభయందు చర్చించుటకు అనేక తీర్మానములను పంపియున్నవి.

(సమదర్శిని)

భారతవర్షమే నాదేశము

నిన్న సాయంత్రము గోఖలే భవనమందు మహా [illegible] శాకతాళీగారు యువజనులకు అత్యుత్సాహ భరితముగ దివ్యసందేశము నొసగిరి. గోఖలే భవనము పరిపూర్ణముగ క్రిక్కిరిసిపోయెను. సభయందరు [illegible] ప్రపులెను.

భారతీయులు ఆధ్యాత్మిక జ్ఞానమందును శాస్త్రములందును కళలందును సమస్త విద్యలయందును ప్రవీణులు. సుప్రసిద్ధమగు చరిత్ర గలవారు. కాని [illegible] దేశము [illegible] సమానముగ [illegible] ఉన్నతి నొందుగలరు. అదియే భవిష్యము. భారతీయులెల్లరు ఆ బాల గోపాలమును [illegible]. దేశస్వాతంత్ర్యమునకై పోరాడుటకు తగిన ధైర్య సాహసముల [illegible] కొరకు [illegible] (హర్షధ్వనులు) ఇంతకంటెను మనకు తీవ్రమగు పరాభవము [illegible] మానము [illegible] యుండజాలదు. దాదాపు రెండు లక్షలమంది బ్రిటిషువారు ముప్పదిమూడుకోట్ల భారతీయులను పాలించుటకంటెను ఘోరావమానమేమి గలదు? విజ్ఞానమందును, విద్యలందును ఎంతయో వెనుకబడియున్నను తమ దేశస్వాతంత్ర్య విషయములో మాత్రము వారినుండి నేర్చుకొనదగిన సుగుణము లెన్నియో గలవు. తమ దేశముకొరకు వారు ఘనమగు త్యాగమును గావించిరి, నేడు స్వాతంత్ర్యము ననుభవించుచున్నారు. దేశస్వాతంత్ర్యమునకై ప్రాణము నర్పింపగల యువకులు సముదాయముకై గాంధి మహాత్ముడు మరికొందరు హిందూ సోదరులును పాటుబడు చున్నారు. హిందూ మహమ్మదీయులు [illegible] కలసిమెలసి ఈ మహోద్యమమును పని జేయువలసియున్నారు.

హిందూమహమ్మదీయులు తమలోతాము పరస్పరము కలహించుట చేతనే ఆంగ్లేయులు భారతీయులను [illegible] అణచి వేయుచున్నారు. [illegible] భారతీయులందరు తమ [illegible] గమనించి [illegible] మేల్కొందురు. స్వరాజ్యము [illegible] హిందువులచే మహమ్మదీయులు [illegible] యెదరని యూహించుట భ్రమ. వారందరును మాతృదేశ స్వాతంత్ర్య సంపాదనకై ప్రాణము లర్పింప సంసిద్ధులు గావలెను. మీ బంధుజాలమును త్యజించుటను సకల సుఖముల నెల్ల పరిత్యజించుటకును సర్వదా సిద్ధముగ నుండవలెను. అంతియే కాని చమత్కారము కట్టిపెట్టుట [illegible] త్యజించుట మాత్రము గాదు. దేశమందిక నేమాత్రము ఈ పరాధీనతను భరింప జాలమని మీ రాయకుల కెరింగింప వలెను.

బ్రిటిషువారికి భారతీయు లెల్లరును సమస్త విధముల [illegible] తోడ్పడి, కోట్లకొలది ధనమును వేలకొలది ప్రాణముల నర్పించి వారికి ప్రతిఫలముగ నిరంతర దాస్యము ననుభవించుచున్నాము. సహాయ నిరాకరణోద్యమమందు మనము కొంత త్యాగ మొనర్చియుంటిమి. కాని [illegible] దేశీయులు, ఫ్రెంచివారు, జర్మని దేశస్థులు, ఆస్ట్రేలియనులు గావించిన త్యాగముతో పోల్చి చూచిన అది యెంత త్యాగ మెట్లగును! అన్నదమ్ములవలె మనము కలహించుట మానవలెను. అందును ఇప్పటివలె సమానముగ [illegible] పరస్పరము కలహించుట [illegible] లేనేలేదు.

అహోరాత్రములు మీరు సంపూర్ణ స్వరాజ్యమునకై పాటుబడవలెను. బ్రిటిషు ప్రభుత్వమువారు ఈ ఆరేడు సంవత్సరములలో జాతికి కలిగించిన మహా [illegible] అవమానము, మహాత్మునిబెట్టిన యిక్కట్టుల గాంచిన [illegible] సామ్రాజ్యాంతర్భాగము [illegible] సంపూర్ణ స్వరాజ్యమే మన యాశయమై యుండవలెను.

ఆంగ్లేయు లీదేశము విడచి వెళ్లినచో పరిపాలన మింతకంటె పదిపాళ్లు చక్కగ జరుగగలదు (విను, వినుడు) [illegible] యువకులు [illegible] [illegible] ఉద్యోగములను [illegible].

రాయలు కమీషను రానున్నది. అప్పుడే బ్రిటిషువారు హిందువులపై మహమ్మదీయులను మహమ్మదీయులపై హిందువులను [illegible] అన్య [illegible] కొందరు [illegible] చున్నారు. ఈ కమిషనును సంపూర్ణముగ బహిష్కరించుటకు మీరు నా హృదయమును విప్పి చెప్పి నా హృదయ వేదనను తెలియచేయుచున్నాను. నా చెప్పిన పద్ధతులను నవ్వుచున్నను దేశ స్వాతంత్ర్య సంపాదనకై బద్ధకంకణులు గండు.

సులోచనములు.



మన దేహమునకు నయనములు ముఖ్యములు. [illegible] సంగతి [illegible] : [illegible] దోష నివారణకై [illegible] [illegible] గదా.

[illegible] హేతు [illegible] [illegible] రోగమునకు [illegible] పోవుట, [illegible] మొదలగు రోగము [illegible] నెంతైనను యొద్ది? ఈ రోగములకు [illegible] [illegible] శాస్త్రోక్త [illegible] సులోచనములు [illegible]

నాయొద్ద సులోచనములు కలవు.

శేషప్ప [illegible], సికింద్రాబాదు.

వివిధ విషయములు

భారత గాంధర్వసభ

సంగీతోపకరణముల ప్రదర్శనము

భారత గానకళకు సంబంధించిన ఉపకరణముల ప్రదర్శనము ఇదివఱకు కొన్నిచోట్ల జరిగియుండలేదు. ఈ కాంగ్రెసు వారమున జరుగనున్న ఈ ప్రదర్శనమునందు అన్ని విధములగు ఉపకరణములును ప్రదర్శింపబడును. ప్రాచీనములు, నవీనములు, దేశీయములు, వాడుకలోనున్నవి, త్రెంచుపులుకలవి, నోటితో వాయించునవి, దేవాలయములలో వాడుకలోనున్నవి మున్నగు బహువిధములగు ఉపకరణములిందు ప్రదర్శింపబడును. సంగీత విద్వాంసులు వ్రాసిన అముద్రిత గ్రంథములును ప్రసిద్ధ గానకళాకోవిదుల పటములును, వారు రచించిన గేయములు మున్నగునవి గూడ ప్రదర్శింపబడును.

యామినీ పూర్ణతిలకమ్మగారి సాహసము

డిసెంబరు ౨౦వ తేదీన జరిగిన చెన్నపురి కార్పొరేషన్ సభయందు శ్రీయామినీ పూర్ణతిలకమ్మగారు ప్రదర్శనమందు బ్రిటీషు పతాకము ప్రతిష్ఠింపబడుట విచారకరమని పల్కిన పిమ్మట పతాకమును తీసివేయవలయునను తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

ప్రకృతి చికిత్సోపాసక మహాసభ

ఈసభ ౨౩వ తేది కాంగ్రెసు నగరులో జరిగినది. స్వామి శ్రద్ధానంద భారతిగారు స్వాగతోపన్యాసము నొసగిరి.

సభయందీ క్రింది తీర్మానములు గావింపబడెను.

ప్రకృతి చికిత్సా విధానమే సరియగు ఆరోగ్య విధానమనియు ఈ పద్ధతిని గురించి పాఠశాలలయందు అనుభవజ్ఞులగు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధింపవలెననియు ఈ వైద్యపద్ధతికి ప్రభుత్వమువారు చేయూతనొసగి ప్రోత్సహింపవలెననియు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

నిర్బంధముగ టీకాలువేయుట అనారోగ్యకరమనియు, అపాయకరమనియు, వ్యక్తి స్వాతంత్ర్యమును భంగకరమనియు ప్రోత్సాహపరచిగాని భయపెట్టిగాని మనుష్యులకు టీకాలువేయుటను శీఘ్రముగ నొనర్పవలెననియు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

(౨) మిట్టగొల్యము తెల్లగొంచార దేశారోగ్యమునకు ... కరమనియు ఇట్టి వ్యాపారము ... దేనికిని ... గలుగు ఉత్పత్తులను ప్రజల కరిగించుటకు ప్రచారమొనర్పవలెననియు పలుకోర సంఘముల ద్వారా ... ఆరోగ్యకరములగు పదార్థములను సరఫరా చేయుటకు ఏర్పాటుల గావింపవలెననియు ఈ సభవారు తీర్మానించుచున్నారు.

(౩) ప్రకృతి చికిత్సావిధానమును గురించి పరిశోధనలు కావించి బోధించుటకొక కేంద్రసంస్థ నేర్పఱుపవలెనని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

కాంగ్రెసు సంఘమువారి సమావేశము

౨౪వ తేది మధ్యాహ్నము అఖిలభారత కాంగ్రెసు సంఘసమావేశము సంఘ కార్యదర్శులగు డా॥ అన్సారి పట్టాభిసీతారామయ్య, రంగస్వామి అయ్యంగారు సాన్నిధ్యమున సమావేశమును సమర్పించిరి. గౌహతి కాంగ్రెసు నుండి దేశమునందు కాంగ్రెసువారు కొనసాగించిన కార్యవిధానము వివరించెను. హిందూ మహమ్మదీయ సమస్యలను పరిష్కరించుటకును రాజ్యాంగ విధాన నిర్మాణ విషయమును గూర్చియు కార్యసంఘమువారు గావించిన కృషి వివరింపబడెను. అఖిలభారత చరఖాసంఘము అభివృద్ధి పరచుట సహాయార్థము అప్పుటప్పుడు కాంగ్రెసు సంఘములవారు చేసినపని మున్నగు విశేషాంశములు నివేదికయందు చేర్పబడెను.

సైమను కమిషను విషయమై కార్యసంఘము వారు గావించిన తీర్మానము ననుసరించియు యీ కమిషను సంపూర్ణముగ బహిష్కరించుటకై కాంగ్రెసు మహాసభవారు తమ కార్యక్రమమును నిర్ణయించవలెనని కార్యదర్శులు సూచించిరి.

రంగస్వామి అయ్యంగారి సూచనలు

కార్యదర్శులలో నొకరగు రంగస్వామి అయ్యంగారు ప్రత్యేకముగ యీ క్రింది సూచనలు గావించిరి. ౧. కాంగ్రెసు కార్యాలయము వీలైనయొక కేంద్రస్థానము నందుండవలెను. పలుమారులు మార్పుచుండుట వలన అనవసరముగ ఖర్చు అధికము మున్నది. ౨. ప్రతినిధి రుసుము రూ॥ ౧౦ ఉండవలెను.

మదరాసు డిసెంబరు ౨౪ కాంగ్రెసు సబ్జెక్టు కమిటీవారు నిన్నరాత్రి చాలసేపువరకు చర్చించి నేడు జరుగనుండిన అ. భా. కాంగ్రెసు సభయందు చర్చించుటకు గాను ఇత్తుతీర్మానముల తయారుచేసిరి. అందొకటి మసీదుల యొకట్ట వాయిద్యమును గూర్చియు, గోవధల గూర్చియు కలకత్తాలో జరిగిన అ. భా. కాం. స. వారి తీర్మానము బలపరచుచున్నది. ఈ తీర్మానములు విషయనిర్ణయ సభలో చర్చకు దాఖలు చేయుదురు.

మహాత్ముడు దక్షిణాఫ్రికానుండి వచ్చినప్పుడు ఇంగ్లీషును విడచి హిందీ ప్రచారమును చేయవలెనని చెప్పగా అందరు పరిహసించిరి. కాని నేడు అది సఫలపూర్వకముగ జరుగునని తెలియుచున్నది. నేడు హిందూదేశము సామాన్యభాష ప్రచారమునకై దక్షిణదేశీయులు గన్పఱచుచున్న ఉత్సాహము ప్రశంసనీయము. మనదేశమున ప్రతిమనుష్యుడు బ్రాహ్మణుడు మొదలుకొని పాకీవాని వరకును జాతీయభాషయందు మట్లాడగల యోగ్యత పొందవలెను.

హిందూ దేశమున ఒక హృదయ ముండును ఒక హృదయము మనస్సుడే ఒకమాట ఒకమాట మనగా స్వతంత్ర్యము, స్వరాజ్యము.

పిమ్మటకొన్ని తీర్మానములు గావింపబడెను వానిలో ముఖ్యమైనవి.

౧. ఆంధ్రవిశ్వ విద్యాలయము వారును, మదరాసు విద్యాలయమువారును, మదరాసు ప్రభుత్వము వారు తమ పరిపాలన క్రిందనున్న తరగతులందు హిందీబోధను గూడ చేర్చినందులకై సభవారు కృతజ్ఞత తెలుపుచున్నారు.

౨. హిందీ ప్రచారోద్యమ వ్యాప్తికి మనుష్యుల ధన సహాయము చాల అవసరముగాన ప్రజలకందరును తమ శక్తి కొలది రెండు విధములను సహాయము నొసర్చి ఈ యుద్యమమును వ్యాపకముగ నొనర్చి కార్యములు త్వరగ నిర్వహించునట్లు చేయవలెనని ఈ సభవారు మనస్ఫూర్తిగా కోరుచున్నారు.

౩. తమ పరిపాలన క్రిందనున్న పాఠశాలల యందు హిందీని "ఐచ్ఛిక" భాషగా నైన ప్రవేశ పెట్టవలెనని ఈ సభవారు పురపాలక సంఘముల వారిని, జిల్లాబోర్డుల వారిని కోరుచున్నారు.

అఖిలభారత సనాతన హిందూ మహాసభ

ఈ సభయొక్క ఆహ్వాన సంఘమువారు ౨౫వ తేది ఆదివారము సాయంకాలము ౫ గంటలకు కాంగ్రెసు నగరులో సభా కార్యాలయము దగ్గర సమావేశమయ్యెను.

అఖిలభారత రిపబ్లికను మహాసభ

ఈ సభా సందర్భమున ౨౫వ తేది ఆదివారము సాయంకాలము ౫-౩౦ గంటలకు కాంగ్రెసు నగరులో విషయనిర్ణయ కమిటీ పెండాలు వెనుక నొక బహిరంగసభ జరిగెను.

అఖిలభారత ఆస్తిక మహాసభ

డిశంబరు ౨౭వ తేది మంగళవారము ౮ గంటలకు ప్రారంభింపబడును.

అఖిలభారత ఆర్యవైశ్య మహాసభ

ఈ సభాధ్యక్షులగు శేట్ జమ్నాలాలు బజాజ్ గారు ౨౯వ తేది గురువారము ఉదయము ౭ గంటలకు సౌందర్య మహాలు (గోవిందప్ప నాయక వీధి) వద్దనున్న ఎస్. కె. పి. డి. ఛౌల్ట్రీ వద్దనుండి గొప్ప ఊరేగింపుతో ఊరేగింప బడుదురు. ఎస్. కె. పి. డి. ఛౌల్ట్రీ వద్ద వీరికి మద్రాసు ఆర్యవైశ్యులు సన్మాన పత్రము నొసగెదరు.

సవరణ

గత శనివారము ౨౦ బహుమజాంవాహు వెడలిన సంచికలో పొరపాటున ౫-౩ వను మాసముగా ౮-౧ వచ్చినది. పాఠకులు గమనించెదరు గాక!

(గో. ప. సం.

కావలెను

ఇద్దరు కన్యకలు, ఈ కన్యకలు విద్యావతులై రజస్వలలై యుండవలెను, వీరి తల్లిదండ్రులు ఆర్య సమాజములోగాని బ్రహ్మ సమాజములో గాని చేరిన బ్రహ్మణులైనను వైశ్యులైనను బాధకము లేదు.

వెండియు నార్య బ్రహ్మ సమాజములో చేరని తదితర స్థలములలోనున్న బాల్య వితంతువులైనను కోరుదును. అయితే ఈ కన్యకలు మాత్రము రజస్వలలై విద్యావతులై యుండవలయును.

వరులు వైశ్యులు, ఇందులో నొకరు బి. ఏ. చదువుకొని బ్రిటీషు యిలాకాలో పోలీసు యిన్స్పెక్టరుగా నున్నారు. వీరి జీతము ప్రస్తుతము 125 రూప్యములు. వీరి వయస్సు ప్రకృతము 30 ది సంవత్సరములు. మరియొకరు, మద్రాసులో, బి. ఏ. క్లాసునందు చదువుచున్నారు. వీరి బంధువులలో చాలామంది స్త్రీపురుషులు, ఉద్యోగస్థులుగ నున్నారు.

ఇంకను విషయమై యుత్తర ప్రత్యుత్తరములు జరుపగోరువారు ఈ క్రింది చిరునామాకు జరుపగోరుచున్నాను.

ఆడ్రెసు
జి. యం. మనోహరరావుగారు
C/o. గోలకొండ పత్రికాధిపతి
త్రూప్ బజారు
హైదరాబాదు (దక్కను)

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర పుష్య శు॥ ౮

బుధవారము

కాంగ్రెసు కర్తవ్యము

భారతదేశ స్వరాజ్య సమరమున ౧౯౨౭వ సంవత్సరముయొక్క ప్రాముఖ్యత నిర్ణయించు నేటి దేశీయ మహాసభయొక్క బాధ్యతమై యున్నది. ౧౯౦౫వ సంవత్సరమున "స్వదేశీ" ఉద్యమము ప్రారంభమయ్యెను. ౧౯౦౭వ "మాడరేటులు" ప్రచారమునకు ప్రారంభించెను. ౧౯౨౦ అసహాయోద్యమము ప్రబలెను. ఈ జాతీయ జంఝూమారుతములు స్వతంత్రపదముల పీచుపటుల బోధించి; శాసించి, కాంగ్రెసు పరిక్రమించినది. ౧౯౨౭వ సంవత్సరమునందున రౌకసంధి సమయము, భారత స్వరాజ్యాన్వేషిత నిర్ణయింపబడినను కలుగవచ్చుచున్నది. గత భారతదేశ స్వాతంత్ర్య సౌభాగ్యమో, లేక దాస్యదౌర్భాగ్యమో నేడు పరిష్కారము కాగలదు. ఈ పరిష్కారము శుభప్రదముగ జరుపుటనేటి కాంగ్రెసు కర్తవ్యము.

సైమను కమిషనుపట్ల భారతీయులెట్లు ప్రవర్తింపవలెను? సహకారమా? బహిష్కారమా? ఇది ప్రస్తుతపు ముఖ్యసమస్య. కొంతవరకు పద్ధతియు, మరి కొందరు వేరొక పద్ధతియు నవలంబించిన దేశమున కనర్థము. అన్ని సంఘములు తమ శక్తులొకచో ప్రోడీకరించి, ఏక దీక్షతో, దేశవిముక్తికై పాటుపడినగాని లాభము లేదు. ఇట్టి సంఘములకు మైత్రిని, ఐకమత్యమును, కార్యదీక్షయు నొసగుట కాంగ్రెసు విధియైయున్నది. సాంఘిక స్పర్ధలు, రాజకీయ కలహులు, మతవైషమ్యములు వీటినన్నిటిని మ్రింగివేయగల దేశభక్తి ప్రజ్వలనుండని హృదయములోను కాంగ్రెసు నెలకొల్పి, ప్రజ్వలింపవలెను.

కేవలము తీర్మానములు, వలనలాభము లేదు. ఆ తీర్మానములు కార్యరూపముగ పరిణమింపవలెను ఆ తీర్మానముల కెంటి సాధనములన్నైన నెక్కుడు లక్ష్యముంచవలెను. లప్పుడే యీ సమావేశములకు, చర్చలకు, ప్రయోజన ముండగలదు. ప్రస్తుతము సమావేశమయిన, దేశీయ మహాసభ యీ ఐకమత్యము నొసగూర్చి, జాతీయాభిమానము పురిగొల్పి, స్వరాజ్య సాధన సంపత్తి నొసగి, దేశ విముక్తికి కారణ భూతమగుగాక!

ప్రభువువారి వర్థంతి

ఈనెల ౨౩వ తేది, శ్రీ, శ్రీ, నైజాము ప్రభువుగారి జన్మదినము. ఈ శుభదినముతో శ్రీ ప్రభువుగారికి ౪౨ సంవత్సరములు గడచిన వి. శ్రీ వారి రాష్ట్రమునకు ప్రసాదించిన శుభములన్నియు, నొక్కసారి, మా మనోవీధి నందడించ, వలినవారి నీ శుభావసరమున కృతజ్ఞతా హస్తములతో, మే మభినందించుచున్నాము. ప్రభువుగారిపరిపాలనలో నిజాము రాష్ట్రమున నొక అద్భుత పరివర్తనము గలిగినది. చీకట్లలుము కొనియున్న దేశ మొక నూతన జడత్వ మావరించిన ప్రజలలో నూతన జీవము ప్రవహింప మొదలిడినది. ప్రాత సంస్థలకు నవీన తేజము గలిగినది.

శుభ నాయకములకు నూతన ప్రతిష్ఠాపనల స్థాపన ప్రారంభ మాయెనది. శాంతిభద్రములు వృద్ధిజేయ పోలీసు వర్గము న్యాయస్థానములు సంస్కరింపబడెను. రాష్ట్ర సౌఖ్యమునకై సాగరములు, వైద్యశాలలు నిర్మింపబడెను. ప్రజల విజ్ఞానమునకై, ఉస్మానియ విశ్వవిద్యాలయ స్థాపన, పఠనశాల పరంపర నిర్మాణము, జరిగెను. నైజాం రాష్ట్రము సర్వతో ముఖముగ నభివృద్ధి జెంద, ప్రభువువారు పునాదివైచిరి. ఈ పునాదిపై సౌభాగ్యకరమగు భవనము నిర్మించి, చిరకీర్తి బడయుదురుగాక, శ్రీ ప్రభువుగారి కాయురారోగ్యములు పరమేశ్వరుడు ప్రసాదించుగాక!

స్థానిక వృత్తాంతములు

జన్మోత్సవము

మహాఘనత వహించిన శ్రీ నిజాం ప్రభువుగారి ౪౨ వ జన్మ దినోత్సవము మొన్న సోమవారము ౨౩ వ దీసంబరు నాడు ఎప్పటి యట్లు అతివైభవముతో జరుప బడెను. పూర్వపు యేర్పాటు ప్రకారము పతే మైదానమునందు సైన్యముయొక్క ప్రదర్శనము గావింప బడెను. సుమారు ఉదయము ౧౧ గంటలకు శ్రీ నిజాం గారు దయచేసిరి వారి విజయమును తోపులు నడుప బడెను. ప్రధానమంత్రి సర్వసేనా నాయకుడగు నవాబు అఫ్సరుల్ ముల్కు మహాప్రభువుగారు సలామీ చేసిరి ప్రభుత్వ వర్గములోనను ఆహ్వానింపబడి యుండిరి సైన్య మంత్రి నవాబు వలియొద్దౌలా బహద్దూరు మాత్రము దయచేసి యుండిరి జన సమ్మర్దము చాలనేయుండెను. సుమారు ౧౨ గంటలకు, సైన్యమంతయు మాలిమిచేసి పిదప, ఉత్సవము ముగింప బడెను.

విందు

ప్రభువుగారి జన్మోత్సవ సందర్భమున రాజభవనము సాయంకాలము ౫౦౦ మందికి విందొసగెను, ఆ జీవితములు గల ప్రభుత్వోద్యోగులకు బాగ్ ఆమ్మ యందు విందొసంగబడెను. విందైన పిదప నజరానా స్వీకరింప బడెను. బాగ్ ఆమ్మ చాల అందగింప బడియుండెను విద్యుద్దీపములు ఎన్నో వెలిగింప బడెను.

ప్లేగు వ్యాధి

మా హైదరాబాదు ౨౨ వ మహారాజా యిప్పటికి పల్లెల ప్లేగు రోగముచే నగరమునందు నగరములో మరల జనసంఖ్య ౫౧౦ బాధపడుచున్నట్లును, దినదినమును మరణసంఖ్య హెచ్చు చున్నది

అఖిలభారత హిందీ ప్రచారకసభ

వార్షిక అఖిలభారత హిందీ ప్రచారక మహాసభ ౨౭ వ తేదిన ఉదయము ౧౦ గంటలకు కాంగ్రెసు నగరమున, శ్రీమతి సరోజినీదేవిగారి అధ్యక్షత క్రింద సమావేశమయ్యెను. ఉత్తర హిందూస్థానమునుండి, దక్షిణ రాష్ట్రములనుండి ప్రతినిధులు వచ్చిరి. ప్రాంతములనుండి చాలమంది ప్రతినిధులు విచ్చేసిరి. మీరు గాక చాలమంది స్త్రీలు, పురుషులు ప్రేక్షకులుగాను సభకు వచ్చిరి

ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ శ్రీ రాజగోపాలాచారిగారు స్వాగతోపన్యాసము చేసిరి అధ్యక్షురాలిని ఆహ్వానించిరి.

నిజాము రాష్ట్రాంధ్ర కవులు

తూము రామదాసకవి

(శ్రీ శేషాద్రి రమణకవులు. శతావధానులు)

ఓరుగల్లు తొల్లిటినుండి విద్యా నిలయము. కాకతీయ సామ్రాజ్యము మహోన్నత దశయందున్న పుడు శివదేవాది కవులు, రాజ్యపతన సమయమున నారె విద్యానాథాది కవులు, సిమ్మేటి పోతరాజాది కవులు, అటుపిమ్మట పరశురామ పంతులవారు ఓరుగల్లు నగరమున విద్యానిలయముగా నొనర్చిరి. ప్రాచీన నాగరికత పూర్తిగా నామావశిష్టమై పోయి కవితా వినోదాది కములు [illegible] సంధిలో ఓరుగల్లులో కవులు [illegible] యున్నది. [illegible] నాగరికత ప్రాచీన నాగరికతను [illegible] భాషా కలాపముల నెరవేరుచు [illegible] రాష్ట్రమును [illegible] భూమి కొరకు [illegible] రామదాసు ఈ [illegible] నిజాము రాష్ట్రకవి జీవితమునందు [illegible] యున్నది. ఇంగ్లీషు [illegible] గ్రంథములు [illegible] కవిజీవితము, పుట్టి [illegible] యీ మహాకవి జీవితము నిజాం రాష్ట్ర సోదరులకు నివేదింప నున్నారము.

రామదాసకవి నివాసస్థల మోరుగల్లు, [illegible] సర్వేశము, [illegible] కవి [illegible] విద్య [illegible] సింగరాచార్యుల వారి [illegible] విద్యనాన్ని [illegible] ప్రసాదించిరి. ప్రతాపపుర [illegible] విద్యా [illegible] రామదాసకవి [illegible] తెలగ్రుల భూషణము. సంస్కృతాంధ్రములు [illegible] సాహిత్యము [illegible] కవితా [illegible] ఈకవి రచించిన పుస్తకములు 1 కాళిదాస నాటకము 2 [illegible] విలాసము. ప్రబంధము 3 ఆంధ్రపద నిఘంటువు [illegible] కొన్ని పుస్తకములు రచించెనట గాని ప్రస్తుత మా గ్రంథములు కనిపించుట లేవు. కాళిదాస నాటకము [illegible] ప్రదర్శనము [illegible] ఇందు కొన్ని భోజ చరిత్రములోని శ్లోకము [illegible] మనోహరముగా నున్నది గాని శైలిమాత్రము దృశ్య ప్రబంధోచిత ముగా లేదు. [illegible] నాటకములు [illegible] నాటకములు [illegible] శైలిలోనిదె. [illegible] ఒక పద్యము నుదాహరించుచున్నారము.

ఈ [illegible] కమలాగర [illegible] [illegible]

ఉ॥ భాగవతీని ల్లవి
రాజితకోమల [illegible],
[illegible]
[illegible]
భాగవతస్త్రీ [illegible]
[illegible] వినోదపుంజముల్
[illegible]
[illegible] పుంజముల్॥

ఈ నాటకము క్రీ.శ 18[illegible]లో ముద్రితమైనదిగాని ప్రస్తుతము ప్రతులు లభించుటలేదు గాన ద్వితీయ ముద్రణ నపేక్షించియున్నది. రెండవ పుస్తకము [illegible] విలాసము. ఇదియొక కావ్యముల చిత్రప్రబంధము. ఇందు దాదాపు 800 పద్యములుండును. బంధకవిత్వము చిత్రకవిత్వము నిందుగలవు. ఈ ప్రబంధము కవిగారి [illegible] కవితా నిపుణతను కవితా ప్రాగల్భ్యమును వెలువరుచున్నది. [illegible] ప్రబంధములు [illegible] వర్ణనములన్నియు నిందుగలవు [illegible] బంధురముగ [illegible] నిబద్ధముగ [illegible]. వర్ణనములు విపులములు కథాంశము [illegible]. కవి వర్ణనములందే విశేషించి [illegible] ప్రబంధములు [illegible] పద్య విధములు [illegible] ప్రబంధములను [illegible] కొన్ని పద్యముల నుదాహరించుచున్నారము

1. చ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

2. ఉ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆశ్వాసము 3

ఈ పుస్తకము 1899లో [illegible] ముద్రిత మయ్యెను. బి. ఏ. పరీక్ష విద్యార్థుల కిందలి భాగములు పఠనీయములుగా నిర్ణయింపబడిన [illegible] చెప్పుచున్నారు. ప్రస్తుత మీ గ్రంథ ప్రతులు లభించుట లేదు. [illegible] పుస్తకము, ఆంధ్ర పదనిఘంటువు [illegible] పద్యములుగల నిఘంటువు. [illegible] పుస్తకము. [illegible] [illegible] పద్యములలో [illegible] ఆంధ్ర నామ సంగ్రహములకంటె [illegible] సంపూర్ణ గ్రంథమనుటకు సందియము లేదు. [illegible] తెలుగు పద్య నిఘంటువులలో అగ్రశ్రేణి [illegible] అంతకంటె [illegible] విపులముగా నున్నది. కవి స్వహస్తముతో [illegible] [illegible] ఆంధ్రభాష వర్ధిల్లు [illegible] కామధేనువు వంటిది. [illegible]

[illegible] ఆంధ్రభాషా [illegible] ప్రధాన [illegible] వ్రాసి [illegible] గ్రంథమువలన [illegible] కాలము [illegible] గ్రంథరచనా [illegible] కాలమునకు [illegible]. ఆంధ్రపదనిఘంటువు [illegible] వేంకటేశ్వర స్వామి కంకితము [illegible]. ఓరుగల్లులోని వేంకటేశ్వరాలయము [illegible] వేంకటేశ్వరుడే [illegible] కవి [illegible]. ఈ నిఘంటువు [illegible] విపులముగ [illegible] పద్యములలో [illegible]. కవి [illegible] చరిత్రము [illegible] ఉదాహరణము [illegible]. [illegible] యీ [illegible] నిఘంటువును కవి కుమారులు [illegible] మ. రా. రా. శ్రీ. [illegible] [illegible] విశేషవ్యయము [illegible] ముద్రణము [illegible]. [illegible] సర్వాంగ సుందర [illegible] ఆంధ్ర [illegible] ఇందలి పద్యముల [illegible] మాత్ర ముదాహరించుచున్నారము.

క౦. [illegible]
[illegible]
[illegible]
[illegible]
ప్ర. కా. [illegible]

చ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] 82

ఈ కవి వ్రాసిన మూడు పుస్తకములును ఆంధ్ర భారతి [illegible] మూడు నాయకమణులు. [illegible] గ్రంథ [illegible] పరిశ్రమలచే [illegible] [illegible] ఇప్పటికి [illegible] సంవత్సరముల క్రిందట [illegible] ఓరుగల్లులో [illegible] (క్రోధ సంవత్సరము [illegible]) పరలోకము చేరెను. [illegible] గ్రంథములతో [illegible] కవి [illegible] చేయుచున్నది. ఈకవి [illegible] వ్రాసిన [illegible] విలాసము, [illegible] కవి కుమారులు చెప్పుచున్నారు. ప్రస్తుత మీ గ్రంథము [illegible] పొత్తుల [illegible].

తన గ్రంథము లన్నింటి [illegible] ఒకేవిధము [illegible] గద్యమును వ్రాసి [illegible] నాటక [illegible] [illegible] నుదాహరించుచున్నారము

గద్య ఇది [illegible]
[illegible] వేంకటేశ్వర [illegible]
[illegible]
[illegible] పవిత్ర [illegible]
[illegible] ప్రణీతం [illegible]

౪౨-వ దేశీయ మహాసభ

డా॥ అన్సారిగారి అధ్యక్షత ప్రారంభ మగుట

సేనుగుప్తగారు జాతీయపతాకమును స్థాపించుట

కాంగ్రెసునగరు, డిశం ౨౬:— నేడుఉదయము ౭-౩౦ గం॥ కాంగ్రెసు పందిరియొనుట వేలకొలది ప్రేక్షకు , , స్వచ్ఛందసేవకులు సమావేశమయి యుండ కలకత్తా మేయరు జె. ఎం. సేనగుప్తగారు జాతీయ పతాకమును నెలకొల్పిరి. జాతీయ గీతములు పాడి గుప్తగారికి పూలమాల వేసినపిదప వారీ దిగువ రీతిని గంభీరముగ నుపన్యసించిరి:—ప్రపంచమున పతాకములేని జాతిలేదు. కాని కడచిన నూటయేబది సంవత్సరములనుండి భారతీయులు యూనియను జాకుని జాతీయ పతాకముగ గౌరవించు చుండిరి. ఇంత కన్న అవమాన కరమగు విషయము మరియొకటి లేదు.

అసహాయోద్యమ కాలమున మన జాతికొక పతాకముండవలెనని నాయకులు తీర్మానించి యీ పతాకమును నెలకొల్పుట కాంగ్రెసు మహాసభ ప్రధాన కార్యముగ పరిగణింప బడుచుండెను. ఈ పతాకము భారత జాతీయతకును స్వాతంత్ర్య నిరతికిని నిదర్శనముగ నున్నది. నేను స్వాతంత్ర్యమును కోరుచున్నాను ఈ పతాకము నాయందును విూయందును స్వాతంత్ర్య వాంఛను పురికొల్ప గలదని నమ్ముచున్నాను.

మహాసభ ప్రారంభము

మధ్యాహ్నము ౧-౩౦ గం॥ పూనమల్లి హైరోడ్డునందలి మార్చలు హాలునుండి అధ్యక్షుని ఊరేగింపు ప్రారంభ మయినది. వేలకొలది ప్రజలు వెంటరా మంగళ వాయిద్యములు గొప్ప వైభవముతో అధ్యక్షుడగు డా॥ అన్సారిగారు కాంగ్రెసు నగరమునకు విచ్చేసిరి. ఆదివరకు కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీనివాసయ్యంగారు, డా॥ బిసెంటు, పండిత మాలవ్యా, రాఘవాచారిగారు తదితర నాయకులు వెంటరాగా డా॥ అన్సారిగారు వేదికపై నెక్కిరి. సభలో దీర్ఘ హర్షకరతాళధ్వనులు చెలరేగెను.

ఆహ్వాన సంఘాధ్యక్షులగు సి. ఎన్. ముత్తురంగ మదల్యారుగారు ప్రతినిధులకు స్వాగత మొసంగుచు నుపన్యసించిరి. పిమ్మట డా॥ అన్సారిగారు అధ్యక్ష స్థానమలంకరించి గంభీరముగ నుపన్యసించిరి.

మహాసభ విజయము గోరుచు ప్రముఖులు పంపిన సందేశములను కార్యదర్శి చదివెను. అందేమనుండి, పండిత మోతీలాలుగారు, చైనానుండి సన్ యట్ సేనుపతి, లాలా లజపతి రాయిగారు, సర్. జె. సి. బోసుగారు యిట్టి సందేశము లంపిరి.

ఇప్పటికి వెయ్యినంది ప్రతినిధులు రిజిష్టరు చేయబడిరి. సాయంకాలములోపుగ ఇంకను అనేకులు రిజిష్టరు చేసికొనెదరని సహాయక సంఘమువారు తలచుచున్నారు. ౧౨ వేల ప్రేక్షకుల టిక్కెట్లు ఇప్పటికి అమ్మబడినవి. ౩౦౦౦ కాంగ్రెసు హిందుల టిక్కెట్లు అమ్మ బడినవి.

కవి జీవితము వింకను విపులముగా నిజాము రాష్ట్రీయ జీవితము మేము ప్రచురింపగలుగుదుమేని యింకను ప్రకటింపగలము. అంతవరకు మేము సేకరించిన కవిజీవితముల సంగ్రహము పత్రికలలో ప్రచురింతుము. అంధ్రపద నిధాన పీఠికయందును గూడ కవి జీవితము వర్ణింపగలము. ఇటులె నిజాము రాష్ట్రీకవుల చరిత్రము తెలిసినవారు పత్రికలలో ప్రచురించుట కవిప్రవృత్తికి తోడ్పడినవారగుదురని సాయము కోరగలము. ఇంతియే కాక బడిన ఓరుగల్లు కొలను... ఓరుగల్లుగాను మరియొకటి స్వతంత్రముగ ఓరుగల్లు అని సాతకుల విజ్ఞాపనము

సూర్యాపేట

(౧) జనాబు అవ్వల్ తాలూకుదారు సాహెబుగారు యిచ్చట (౧౧) దినములు నివసించి (౯) వ బహమన్ రోజున నల్లగొండకు వెళ్లిరి. కాని గ్రామస్థుల దురదృష్టము వలననో లేక వారికిగల యితర పనుల వలననో పురపారిశుద్ధ్యమునందు దిమక్కైన దృష్టి సాల్పరైరి. బహుళ సారులు విజ్ఞాపన చేయుకుండ వచ్చెను. కాని చేసిన విజ్ఞప్తికి చెల్లచేరక యరణ్య రోదనము వైనప్పుడు యిక చెప్పుకొను వారెవరు. అయిన ప్రయోజన మేమి? నిజము మనవి చేయువారు నీచముగ జూపబడుట తప్ప యచట మరియొక గౌరవ లభించునా? ఏమైననేమి జనాబు తాల్కీ ఆవేశుల్లా అవ్వలు తాలుకుదారు గారు దౌరా మాత్రము చేసినారు. పనిపాటల వాండ్లకు యదృష్టవశమున పదిరోజులు పుష్కలముగ పని లభించినది.

(౨) యీ గ్రామములో లోకలుఫండుకు సంబంధించిన కొన్ని విజ్ఞప్తులున్నవి కాని, గ్రామస్థుల దురదృష్టవశమున నెరవేరకున్నవి. మిస్టరు టస్కరు దొరగారు యీ ప్రాంతములో పర్యటన సల్పిన యిచటి ప్రజల విన్నపములు నెరవేరును. నిజా నిజములు బయల్పడును.

(౩) యిచ్చట పచ్చజొన్న, ఆముదాల పంట బాగాయున్నవి.

(౪) కొలది దినములలో యిచటికుంబ జనాబ మరు ప్రతిదినము కిరాయి వాటారు నడచును

(౫) యిచట సోఫెటకా వ్యాధి స్వల్పముగా నున్నది.—

హైదరాబాదు బజారుధరలు.

వేలూరి లింగయ్యా అండ్ సన్సు
వర్తకులు, కమిషన్ ఏజెంట్లు
ఉస్మానుగంజు హైదరాబాదు (దక్కను)

ధరలన్నియు హాలీలు.
పల్లా— ౧౨౦ పేర్ల తూకం
సేరు—౮౦ తులములు.
(పుష్య శు॥ ౪)

పెద్దకందిపప్పు	రూ॥ ౨౯	౦	౧
చిన్నకందిపప్పు కొత్తవి	౨౯	౦	౧
పొంకరాంబియ్యము	౨౬	౦	౧
కొల్లిపిడోడిబియ్యము పాతవి	౨౯	౦	౧
యిలాయిచి పలుకు పెద్దవి	౨౫	౦	౧
చేకుసన్న బియ్యము కొత్తవి	౨౦	౦	౧
గవ్వదబియ్యము కొత్తవి	౧౯	౦	౧
పినోడిబియ్యము	౩౫,	౫౩	సేర
అనుకోటుబియ్యము పాతవి	౨౯	౦	౧
రాముసాగరాలు పాతవి	౨౪	౨౫	సేర
సన్నమిరిచి కొత్తవి	౪౦	౪౫	సేర
అంకపప్పు	౭౬	౪	౦
మినుములు కొత్తవి	౧౪	౪	౦
శనగలు	౧౯	౦	౦
అంకలు	౧౫	౧	౦
దూర్నిగోధుమలు దేశంవి	౨౫	౦	౦
శరబతిగోధుమలు	౨౩	౦	౦
బన్సీగోధుమలు మంచివి	౨౪	౦	౦
మక్కాగోధుమలు	౨౨	౪	౦
జిలాలియగోధుమలు	౨౪	౦	౦
పచ్చజొన్నలు	౧౦	౦	౦
ఉలిగడ్డ	౮	౦	౦
నువ్వులు తెల్లవి	౩౦	౦	౦
పెసలునల్లవి పచ్చవి కొత్తవి	౧౬	౦	౦
కడీనువ్వులు	౧౯	౧	౦
తెల్లపులువలు	౨	౪	౦
నల్లపులువలు	౧౨	౦	౦
పసుపు	౨౬	౦	౦
బెల్లము	౨౪	౦	౦
కందులు	౨౦	౭	౦
అలసందలు	౧౭	౦	౦
చింతపండు	౨	౧	౦
కుసుమలు		౭	౦
మెంతులు శే౧౬	౩౫	౦	
ఆమిదం శే౧౨	౫౫	౦	
ధనియాలు శే౧౬	౯౫	౦	
మంచినూనె శే౧౨	౬౫	౦	
ఎల్లిగడ్డ శే౧౨	౮	౦	
నెయ్యి నెం ౧ శే ౪౦	౬౦	౦	
నెయ్యి నెం ౨ శే ౪౦	౪౦	౦	
అల్లం శే ౧౨		౦	౦
వెండి తు ౧౦౦	౬౦	౦	
బంగారంతులం ౧	౨౬	౦	
సావరను కంపెనీ	౧౬	౬	
కొప్ర	౧౪౫	౧	
కూండి	౧౮	౧౧	



హిజ్ ఎక్జాల్టెడ్ హైనెస్ [illegible] మీర్

ఉస్మానలీఖాన్ బహాదూర్ [illegible]

గ్రామ సమాచారములు

నిజామాబాద

(ఒక విలేఖరి)

ఇచ్చటి జనసంఖ్య (౧౫౬౦౦) ఇందులో పరిగణించితే ఎక్కువ మహారాష్ట్రులు, తక్కువవారిలో ఆంధ్రులు, మార్వాడీలును గలరు. ఈ జిల్లాలో ఐదు తాలూకాలున్నవి. (౧) నిజామాబాద (౨) కామారెడ్డి (౩) ఆర్మూరు (౪) బోధనం (౫) యెల్లారెడ్డి.

పాఠశాల

ఈ యూరిలో జనసంఖ్యను బట్టి ఒక హైస్కూల్ (High school) లేనలేదు. రెండో జిల్లాలలోగల ప్రతి తాలూకానందు High school నుండుట, జిల్లాయైనబడు పట్టణమున మిడిల్ స్కూలునకంటె యెక్కువ లేకుండుట, ఇక్కడి జనుల విద్యాభిమానము స్పష్టముగా తెలియుచున్నది. ఈ జిల్లాలోగల కామారెడ్డి, ఆరుమూరు తాలూకాలో మిడిల్ స్కూలు నుండుట, యిచటకూడ వానివరకే నుండుట మిక్కిలి ఆశ్చర్యకరమని తోచుచున్నది. శ్రీ నిజాం ప్రభువుగారి రాజ్యమున పదునాల్గు జిల్లాలో నిజామాబాదు విద్యయందు మిక్కిలి వెనుకబడి యున్నది. జిల్లావంటి గ్రామములో హైస్కూలు యుండుట యావశ్యకమని గమనించుదురు గాక!

ఆంధ్ర గ్రంథాలయము

ఇచ్చట నొక ఆంధ్ర గ్రంథాలయమైన లేదు. మహాబూబు గంజులో నున్న సేటు, సాహుకారులు దలచిన నొక గ్రంథాలయము స్థాపించుట గొప్ప పని గాదు. ధనవంతులే ఇట్టి కార్యములో శ్రద్ధ గైకొనని యెడల మావంటి వారితో నగునా? ఇంతకు పూర్వము పర్కాయు ఉద్యోగస్థులైయున్న మా॥ రా॥ తిరువేంగళ నాయుడుగారు, టి. కె. బాగయ్యగారు. ఎస్. ఎన్. శర్మ, మొదలగువారొక ఆంధ్ర గ్రంథాలయము స్థాపించి యుండిరి. గాని వారి తబాదలానంతరము గ్రంథాలయ కార్య నిర్వాహకుల శ్రద్ధ తగ్గెను. గ్రంథాలయమునకు చందా యిచ్చుట మానుకొనిరి. అందులో నున్న పుస్తకములు టి. డి. జోషిగారు, తీసుకొని తమవద్ద భద్రముగా నుంచిరి. ప్రస్తుతము ఎవ్వరేని అనగా గంజులోనున్న సాహుకారులు గ్రంథాలయమునకై శ్రద్ధ గైకొనినయెడల వారిట్టి పుస్తకముల నిచ్చెదరు. పై గ్రానిన గ్రంథాలయ స్థాపకులు అనగా మ॥ రా॥ టి. కె. బాగయ్య తిరువేంగళం నాయుడు గార్లు. గంజు సాహుకారుల కింకెంతో ధన్యులు. వారొనర్చిన పరోపకారమునకు మేమెంతో కృతజ్ఞులము. గంజు నకోణము వారు ముఖ్యముగా మ॥ రా॥ నర్సాగౌడుగారు, గోవర్ధన దాసు బంకటలాలు రంగారెడ్డి గార్లు దలచిన దీనిని పునరుద్ధరించుట మిక్కిలి సాధ్యమైనది.

గత రెండు వారములక్రింద ఆంధ్రజనకేంద్ర సంఘ కార్యాలయమునుండి ప్రచారకులగు శ్రీయుత లక్ష్మణ శర్మగారు యిక్కడికి దయచేసి యుక్తి పని నెరవేర్చుటకు శ్రద్ధ గైకొనిరి. ఆట్టిశ్రద్ధ గంజు సాహుకారుల యందుండిన మే మెంతో ధన్యులము.

వరంగల్

(ఒక విలేఖరి)

హైదరాబాదు నాయకుల కాంగ్రెసు మహాసభ యాత్ర

(౧౯–౩–32 వ శుక్రవారము) నేటి సాయంకాలపు రైలులో హైదరాబాదునుండి దేశభక్త వామన నాయకుగారు, పండిత కేశవ రావుగారును, పి. వి. జోషిగారును, ఎం. జి. నాయుడుగారు మా॥ హనుమంత రావుగారు మొదలగు ప్రముఖులు వచ్చుచుండిరి. ఓరంగల్లు స్టేషనులో శ్రీరాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయము, శ్రీశబ్దానుశాసనాంధ్ర భాషానిలయము వారును హనుమకొండ ఓరుగల్లు పౌరుల పక్షమునను ప్రముఖులు పుష్పమాలికలు గావించి స్వాగత మిచ్చిరి. ఫలహారములును యాత్రికుల కందజేయబడెను. జయజయ ధ్వానములతో నాయకులకు స్వాగతమును, వీడుకోలును ఏకకాలమందు జరిగెను. నాయకుల ప్రసన్నత ఓరుగల్లు స్టేషనులో జరిగిన దృశ్యముల యాథార్థ్యమును వెల్లడి చేయుచున్నటు లుండెను. శ్రీయుత డా॥ వెం. చలపతి రావుగారి శ్రద్ధవలన గావింపబడిన స్వచ్ఛంద సేవాదళమును, శ్రీయుత వర దరాజగారి బాగకరోకతవలన జరిగిన ప్రయత్నములును ప్రశంసనీయములు.

న్యాయవాద పరీక్షలు

హైకోర్టువారు

సన్ ౧౩౪౨ ఫసలి మొదటి, రెండవ, మూడవ న్యాయవాద పరీక్షలు ౧౧ బహిమన్ నాటికి ముగిసెను. దాదాపు వేయిమంది అభ్యర్థులుండిరి.

ఈ సంవత్సరము క్రొత్తగా న్యాయవాద పరీక్షలో చేరువారి కొరకు హైకోర్టువారు క్రొత్తదైన నిబంధన నేర్పరచిరి. అదేమన ఉర్దూదాని అనగా ఉర్దూ వచ్చునట్లు ప్రభుత్వాధికారి సర్టిఫికేటు దాఖలు చేయుట. చాలామందికి యీ నిబంధనోద్దేశమే తెలుపవలెను. మొదట ఉర్దూ మాధ్యమిక పరీక్షలో కడ తేరువారు గాని యితరులు యీ పరీక్షలో చేరుట కెవరికిని వీలు లేదు. చట్టముల శాసన పాత్రములన్నియు ఉర్దూ భాషలోనే యుండగ ఉర్దూ రాని వారెట్లు వకీలు వృత్తిలో ప్రవేశింతురు అనుటకు తావేలేదు. ఇట్టి తరి ఉర్దూ రానివారుకూడ పరీక్షలో చేరరని యూహించుట హాస్యాస్పదము గాక మరేమగును? చాలామంది అరబీ ఫార్సీ భాషలు నేర్చుకొని మున్షి, మౌల్వీ పరీక్షలలో కడతేరినవారు తమ పట్టములను జూపి అరబీ ఫారసీ నేర్చినవారికి ఉర్దూ రాక యుండునా? మరి ఈ సర్టిఫికేటు యొక్క ప్రయోజనమేమి? అని ఆక్షేపించి వాదించిరి. కాని హైకోర్టువారు "తాము చెప్పిన కండిషను మార్చము" అని చెప్పుచు నడుచుచు తమ నిర్ణయముపైనే పట్టుదలగా నిలిచిరి. ఇట్టి వింతలు జరుగునట్టి పరీక్షలో చేరువారికి నిరుత్సాహము, చిక్కులు కల్పించుట ఎంతవరకు సమంజసమో గమనింపవలెను.

పరీక్ష ప్రతి సంవత్సరము బహిమన్ నెలలో జరిగినను ఫలితము తెలియుటకు బహుకాలము పట్టుచున్నది. రోగముల వలన ప్రతి సంవత్సరము హైదరాబాదులో ఏ మాసమున వ్యాధి లేని సంవత్సరమే లేదు. పరీక్షల ఫలితము తెలియుటకు జరుగు ఆలస్యము వలన విద్యార్థులు యూ వ్యాధికి గురియగుచున్నారు. ప్రకారేణ యీ సంవత్సరముకూడ జరిగెను. పరీక్షపిమ్మట ప్రతి గ్రామమునుండి వచ్చిన విద్యార్థులు, ఒకటి పరీక్ష ప్రారంభమయ్యే రోజునకు కొన్ని రోజుల ముందు రెండు రోజులు పరీక్షలో మూడవ రోజునకు యీ భయంకర వ్యాధి వచ్చుచున్నది. తెలియ జేయుటకు మిక్కిలి విచారము. పరీక్ష విచ్చి వచ్చెదరని ఎంతో సంతసముతో నున్న వారి తల్లి దండ్రులకే చెరవార్త తెలిసినప్పుడు వారి యాత్మలకెట్టి దుఃఖము కలిగియుండునో మనము యూహించుటకు తరముగాదు. విద్యా శాఖకు సంబంధించిన తక్కిన పరీక్షలన్నియు వేసవి కాలమున ప్రశాంత సమయమున జరుగుచుండగ ఒక్క యీ న్యాయవాద పరీక్ష మాత్రము [illegible] కాలమున జరుగుటకు కారణము తెలియుట లేదు. హైకోర్టు వారికి విరామ కాలమిదియే కాబోలు! ఇట్టి ఆట, ఎలుకకు ప్రాణగండమై మనుచున్నది.

పరీక్ష బహిమన్ నెలలో జరిగినను ఫలితము మాత్రము ౪–౫ మాసములకు, దే అర్దిబెహిస్తు ఖుర్దాదు నెలలోనో ప్రకటింపబడును. తక్కిన పరీక్షా ఫలితములన్నియు ౫–౬ వారములందే వెలువడుచున్నను రెండు మూడు మాసముల కే వెలువడి యీ విధముగ మిక్కిలి తక్కువనుండి చేరియున్న యీ పరీక్షా ఫలితము మాత్రము ఎందులకింత ఆలస్యముగ వెలువడునో తెలియుట లేదు. పరీక్ష యింత ఆలస్యముగ వెలువడుటవలన విద్యార్థులకు చాలయిబ్బందులు కలుగుచున్నవి. ౧–౫ విద్యార్థులకు సంవత్సరములోని ౬ మాసములు వృథాప్రయాసమగును. ఆరుమాసములు మాత్రమే వారి పుటకుదోతుకులందులో కృపాధుకల కొనిపోవు తమ సంబద్ధ తెప్పించి (ఉర్దూ) యనుచున్నారు. తమ కొంత వరకు వృత్తి చేయుంచిన మరి యెక్కువ కాలము వ్యాపకమయి యేడాలుగు మాసములలో చదువుటకు దొరకును. గాని ఫలితము కొరకు ఒక హైదరాబాదునందు తప్ప స్వంత పాఠశాలలు మరెక్కడను లేవు. ఇటువంటి స్థితిలో ఇట్టి వ్యవస్థవలన విద్యార్థులకు ఎట్టి చిక్కులు కలుగునో పాఠకమహాశయులే గమనింతురు గాక. ఏ వేని కైనను యెక్కువ కాలము వేచియుండుట, అందులో పరీక్షా ఫలితముకొరకు ఎక్కువ కాలము వేచియుండుట విద్యార్థులకు చాల సంకటముగ నుండును. ఆశా శోకపరవశం మనుచు నున్న సాహెంత జగద్విఖ్యాతమైనదే గదా!

పై సూచించిన లోపములను విద్యార్థుల కష్ట నష్టములను గోరి దయచూపి హైకోర్టువారు సవరించెదరా?

ఇట్లు

న్యాయవాద విద్యార్థుల

శ్రేయోభిలాషి

నా. గౌరీశంకరవర్మ అండు కో

మావద్ద సరస్వతీ త్యాగరాజ, గ్రంథములును వైద్య, జ్యోతిష, వైద్య, శాస్త్ర, పద్య, కావ్యములును, ఇంగ్లీషు, ఉర్దూ, పుస్తకములును, వాటితోవారి సమస్త గ్రంథములును దొరుకును, పుస్తకములను వి. పి. గా పంపగోరువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరు ద్వార పంపవలయును. పుస్తకములను వ్రాయు వారు జవాబుకార్డు వ్రాయవలయును. రెడ్డికుల నిర్ణయ చంద్రికయను 1928 సంవత్సరపు మా అంతు కో, డిపోలను అమ్మబడును

ఆంధ్ర బుక్కు డిపో,

నెం. [illegible], రెసిడెన్సి పెద్దగడియారం చౌరస్తా దగ్గర
హైదరాబాదు దక్కన్.

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ"

యొక్క హింద్‌బాదేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, శుభ్రమైన, మంచి కుమాలపాగలు, అన్ని రకముల తేయాకు, తేయాకు ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంట్—గోసుల్లాను మాణిక
[illegible] తారానగర్ సికింద్రాబాదు (దక్కన్)

విత్తనములు!!! చెట్లు!

మా కంపెనీయందుగల విత్తనములు [గింజలు] చెట్లు మొ॥ కైటలాగును తెలుగు—క్యాటలాగును ఉచితముగ వారికి పంపబడును.

వలయువారు — మ్యానేజర్,

"ఇంటరునేషనల్ సీడ్ కంపెని"

లాల్ బాగు పోష్టాఫీసు,
బెంగుళూరు సిటి
[illegible] వ్రాయవలెను

పొక్కు కుబూలియ్యాతులు

మావద్ద నూతన విధముగ గ్లేజుగల రూబ్యాకీ, పెద్ద కాగితములపై ముద్రించిన కొత్త కుబూలియ్యాతుల విక్రయమునకు సిద్ధముగా నున్నవి. నూరు ప్రతులకు ౧. ౮. మాదిరి ప్రతులు కోరువారు అణాతపాల బిళ్ళ పంపవలయును.

గోలకొండ ముద్రాక్షరశాల,
ట్రూపుబజారు, హైదరాబాదు (దక్కన్)

కావలెను

శారద ॥ మొదటి సం॥ ౧-౨ సంచికలు రెం డవ సంవత్సరపు మొదటి సంపుటపు ౬ సంచికలు మూడవ సం॥ ప్రచురింప బడిన సంచికలు అమ్మగోరువారు క్రింది విలాసమున ఉత్తర ప్రత్యుత్తరము జరుప గలరు

శ్రీ
C/o గోలకొండ పత్రిక
హైదరాబాదు దక్కన్

వ్యాపార రహస్యము

వ్యాపారము వృద్ధియగు మార్గమేది?

పత్రికలలో ప్రకటనవేయించి ప్రచారము చేయుటయే.

కనుక

మా పత్రికలో ప్రకటన వేయించి లాభము పొందుడు.

మా శర్తులను ప్రకటన రేట్లు మొదలగునవి తెలిసికొనుటకు ఈ క్రింది విలాసమునకు వ్రాయుడు.

మేనేజరు ప్రకటనశాఖ, గోలకొండ పత్రిక
హైదరాబాదు (దక్కన్.)

అమృతాంజనము.



అన్ని నొప్పులకు బ్రహ్మాయుధము.

చిక్కని చిన్న సీసా [illegible]
రు ౦-౧౦-౦

పెద్ద డబ్బీలు రు ౬-౮-౦

అమృతాంజనాఫీసు
[illegible]
[illegible] మద్రాసు,
[illegible] బొంబాయి

పయ్యాత్

(ఉర్దూ వార పత్రిక)

జనవరి [illegible] తేది మొదలుకొని ప్రతి [illegible] వారము హైదరాబాదునుండి వెలువడును. ఇందు దేశ కాలిక సంగతులను నైతిక, సాంఘిక, విషయములును ముఖ్యముగా రాజకీయ విషయములును, సమయానుకూలమున యోగ్యమగు చిత్రములును, ప్రచురింపబడును. డబల్ క్రౌన్ సైజున ౧-౨ పేజీలతో నుండును. సం॥ చందా రు ౬-౦-౦ లు.

మేనేజర్ పయ్యాత్ కార్యాలయము
ట్రూపు బజారు, హైదరాబాదు దక్కన్.

హాప్కిన్స్ మోటార్ వరుక్సు

(ట్రూపు) బజారు రోడు, హైదరాబాద్.

మాగ్నెటో, కార్ బురెట్టా బాగుచేయుటలో నిపుణులు:

పెట్రోలు వ్యయము పూర్వ ప్రమాణమునకు తేబడును. ధరలు సరసము. ఒకసారి పరీక్షించి చూడుడు.

ప్రభుత్వావసరములు పూర్తి జేయును.

ప్రపంచమునందన్ని సంస్థలును డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లను వయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.


బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజ్ బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయముకలవియు, ఏల చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలియగోరువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును

బొంబాయి సైకిలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౫౨, ౫౩, జేమ్సు స్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కన్)

టెలిగ్రాం — మోటర్ సర్వు
టెలిఫోను నం ౨౧౨



GROWTH

The growing public preference for Graham Brothers Trucks is strikingly told in the figures—

Year	*Truck Sales*	*Gain*
1921	1086	
1922	3401	213%
1923	6971	105%
1924	10791	55%
1925	24056	123%

The first nine months of 1926, with sales aggregating 29,336 trucks, show an increase of 78.4% over the corresponding period of 1925.

Progress—sound, swift, impressive.

Graham Brothers Trucks, with Dodge Brothers ¾-Ton Commercial Cars, meet 91% of all hauling requirements.

1-Ton Chassis 1½-Ton Chassis 2-Ton Chassis
Delivered

GRAHAM BROTHERS TRUCKS

Built by Truck Division of Dodge Brothers, Inc

SOLD BY DODGE BROTHERS DEALERS EVERYWHERE

REG. No. N. 45. REG. No. M. 21

గోలకొండ పత్రిక.

ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్

సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, , ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౪

STAMP

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.